విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

- విద్యార్థుల అస్వస్థతపై మంత్రి సీతక్క ఆరా
- బండారుపల్లి గురుకుల పాఠశాల తనిఖీ

ములుగు రూరల్, ఆగస్టు 3: సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. బండారుపల్లి గురుకుల పాఠశాలను శనివారం సాయంత్రం మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మూడు రోజుల క్రితం హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురవడం బాధాకరమన్నారు. ఒకరికి పాము కాటు వేసినట్లు నిర్ధారణ కాగా, మరో ఇద్దరికి ఏం జరిగిందో నిర్ధారణ కాలేదని, వైద్యం అందుతోందని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. రాత్రి వేళల్లో విద్యార్థులు బయటకు రావద్దని సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పాఠశాల చుట్టూ ప్రహరీ, డైనింగ్ హాల్, అదనపు గదుల నిర్మాణ పనులు చేపట్టేలా చొరవ చూపుతానని చెపారు.

వైద్య పరీక్షల రిపోర్టులు వస్తేనే..

బండారుపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత గల కారణాలు ఇంకా తెలియలేదు. విద్యార్థులు కార్తీక్, ప్రణయ్ ప్రస్తుతం ఓ ప్రైవేట్ దవాఖానలో ఐసీయూలో చికిత్సపొందుతున్నారు. పూర్తిస్థాయి వైద్య పరీక్షల రిపోర్టులు వస్తేనే తేలనుంది. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారని, కోలుకుంటున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. పామకాటుగా అనుమానిస్తున్నారని, ఫుడ్ పాయిజన్ కాలేదంటున్నారని, 78 గంటల అబ్జర్వేషన్ తర్వాత వైద్యులు పూర్తిగా తెలియజేస్తామన్నట్లు పేర్కొన్నారు.

మల్లంపల్లి బ్యాంకులో రైతులు రద్దీ

ఇన్సూరెన్స్ చేస్తేనే రుణాల రెన్యూవల్

మల్లంపల్లి ఏపీజీవీబీలో రైతుల ఇబ్బందులు

ములుగు, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : రుణాలను రెన్యూవల్ చేసి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. ఇన్సూరెన్స్ కడితేనే రెన్యూవల్ చేస్తామని చెప్పుండడంతో అన్నదాతలు తలలు పట్టుకుంటున్నారు. ములుగు మండలం మల్లంపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) పరిధిలో ఐదు గ్రామాల రైతులకు రూ1.50 లక్షల లోపు రుణాలు మాఫీ కాగా, వారం రోజులుగా బ్యాంకుకు వచ్చి రుణాలను రెన్యూవల్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బ్యాంకు అధికారులు రుణాలు రెన్యూవల్ చేయాలంటే ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో కొందరు రైతులు చేసేదేమీ లేక బ్యాంకు అధికారులు చెప్పినట్లుగా పాలసీలు తీసుకుంటున్నారు. మరికొందరు అధికారులతో గొడవకు దిగుతూ రుణాల రెన్యూవల్‌కు, ఇన్సూరెన్స్‌లకు సంబంధమేంటని నిలదీస్తున్నారు. ఈ విషయమై బ్యాంకు అధికారులను వివరణ కోరగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని కేవలం అవగాహన మాత్రమే కల్పిస్తున్నామని, ఒత్తిడి చేయడం లేదన్నారు. నిబంధనల మేరకు రైతులు అడిగినంత రుణాలు పెంచని క్రమంలోనే ఈ విధంగా బ్యాంకుపై ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు.

శ్రీలేఖ మామిడాల కూచిపూడి నృత్య అరంగేట్రం

నృత్య ప్రదర్శనలిస్తున్న శ్రీలేఖ మామిడాల

జూబ్లీహిల్స్, ఆగస్టు 3 : శ్రీలేఖ మామిడాల కూచిపూడి నృత్య అరంగేట్రం విల్లింగ్టన్ ది బేబీ గ్రాండ్ 818 ఎన్ మార్కెట్ సెయింట్‌లో ఘనంగా జరిగింది. ప్రదర్శనకు నృత్య శిక్షకురాలు కళానంద డాక్టర్ మాధవి రత్నగిరి, శ్రీలేఖ తాత ప్రొఫెసర్ రామా చంద్రమౌళి తదితరులు హాజరయ్యారు.

కరెంటు షాక్‌కు ఇద్దరు రైతులు బలి

- విద్యుదాఘాతంలో వేర్వేరు చోట్ల ఘటన
- అధికారుల నిర్లక్ష్యమే కారణమని మృతదేహంతో ఆందోళన

రేగొండ/చిట్యాల, ఆగస్టు 3 : విద్యుదాఘాతానికి ఇద్దరు రైతులు బలయ్యారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వేర్వేరు చోట్ల ఈ ప్రమాదాలు జరిగాయి. కాగా ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందంటూ కుటుంబసభ్యులు మృతదేహంతో రాస్తారోకో చేశారు. వివరాలిలా ఉన్నాయి. రేగొండ మండలం రూపిరెడ్డిపల్లికి చెందిన పంచగిరి రమేశ్(35) తన వ్యవసాయ భూమిలో వరి నాటు కోసం ఇనుప గొర్రును భుజంపై వేసుకొని పొలం వద్దకు బయల్దేరాడు. ఈ క్రమంలో సమ్మయ్య కుంట చెరువు కట్టపై వేలాడుతున్న కరెంటు వైర్లకు ఇనుప గొర్రు తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా, ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం వల్లే రమేశ్ మృతిచెందాడని కుటుంబ సభ్యులు, రైతులు పరకాల-భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారిపై మృతదేహంతో ఆందోళనకు దిగారు. చెరువు కట్టపై కరెంటు వైర్లు వేలాడుతున్నాయని, వాటిని సరిచేయాలని విద్యుత్ అధికారులకు రైతులు పలుమార్లు మొరపెట్టుకున్నా స్పందించలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్, రేగొండ ఎస్సై రవికూమార్ వారికి నచ్చజెప్పి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రమేశ్‌కు భార్య కవిత, ఇద్దరు కొడుకులున్నారు. కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుంటూరుపల్లిలో యువరైతు

చిట్యాల మండలం ముచినిపర్తి గ్రామ శివారు గుంటూరుపల్లికి చెందిన యువ రైతు మోర్తల లక్ష్మారెడ్డి(35) విద్యుదాఘాతంతో శనివారం మృతిచెందాడు. లక్ష్మారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. నాలుగెకరాల వ్యవసాయ భూమి ఉండగా, మూడు ఎకరాల్లో పత్తి, ఎకరంలో వరి సాగుకు సిద్ధం చేస్తున్నాడు. ఈ క్రమంలో నారుకు నీళ్లు పెట్టేందుకు మోటర్ ఆన్‌చేస్తుండగా, ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. పొలానికి వెళ్లిన కొడుకు ఇంటికి రాకపోవడంతో తండ్రి మల్లారెడ్డి వెళ్లగా, లక్ష్మారెడ్డి విగతజీవిగా కనిపించాడు. లక్ష్మారెడ్డికి భార్య వాణిశ్రీ, మూడు నెలల కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఆందోళన చేస్తున్న రైతులు, (ఇన్‌సెట్‌లో) మృతుడు రమేశ్ (ఫైల్)


BLOCKBUSTER నేడే చూడండి
GANGA ENTERTAINMENTS
శివం భజే
MAHESWARA REDDY MOOLI APSAR
SIVENDRA ANITH MADADI VIKAS BADISA
SAHI SURESH CHOTA K PRASAD NAIDU-PHANI
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్
సాయిరామ్ - మల్కాజ్‌గిరి
విజేత 70 ఎ/సి-బోరబండ
శ్రీదేవి 70 ఎ/సి-చిలకగూడ
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
పంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
సెన్షేషన్ ఎ/సి- ఖైరతాబాద్
సూపర్ ఎ/సి-బాలాపూర్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
బిఆర్ హైటెక్ ఎ/సి - మాదాపూర్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
తాక్యూరి ఎ/సి - ఇసిఐఎల్
లక్ష్మి 70 ఎ/సి-శంషాబాద్
స్వప్న 35 ఎ/సి- కాటేదాన్
శ్రీరాములు - అంబర్‌పేట్
అలంకార్ ఎ/సి-లంగర్‌హౌస్
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్
SVC సంగీత-ఆర్‌సిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాఘవేంద్ర - బీబీనగర్
వెంకటరమణ - కాచిగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి-ఉప్పల్
సాయిరంగ ఎ/సి-మియాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్సవ్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఏవిఆర్- ఎర్రమంజిల్
PVR ఏవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన